www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 8 డిసెంబర్ 2023

5



విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పూర్తి : సిఎండి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

భారీ వర్షాల కారణంగా తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో అతలాకుతలమైన విద్యుత్ సరఫరాను అతి తక్కువ సమయంలో పునరుద్ధరించామని ఎపిఎస్‌పిడిసిఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు సిఎండి సంతోష రావు గత మూడు రోజులుగా నెల్లూరు జిల్లాలోనే వుంటూ సరఫరా పునరుద్ధరణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ఉధతి కొనసాగుతున్న ప్రాంతాల్లో కూడా సంస్థ అధికారులు, సిబ్బంది రేయింబవళ్ళు శ్రమించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం ప్రశంసనీయమన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గృహ, తాగునీటి సరఫరా కోసం అవసరమైన విద్యుత్ సర్వీసులను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించినట్లు తెలియజేశారు. నీటి ప్రవాహం తగ్గిన తర్వాత శాశ్వత ప్రాతిపదికన మరమ్మతు పనులను పూర్తి చేస్తామని తెలిపారు.

అన్నదాతకు విత్తన కష్టం

దిష్టి బొమ్మల్లా రైతు భరోసా కేంద్రాలు
పంట దెబ్బతిన్న వారికే రాయితీ విత్తనాలు

శ్రీకాళహస్తిలో విత్తనాల కోసం రైతులతో కిక్కిరిసిన ప్రైవేట్ అంగడి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

తూర్పు మండలాల్లో అన్నదాతకు విత్తన కష్టం వచ్చింది. విత్తనాలు, ఎరువులు అందించాల్సిన రైతు భరోసా కేంద్రాలు దిష్టి బొమ్మల్లా మారాయి. ఫలితంగా అన్నదాతలు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా వారు విత్తనం ధర పెంచేసి రైతులను దోచుకుంటున్నారు. అవసరం ఉన్నపుడు విత్తనం సరఫరా చేయక పోవడంతో ప్రభుత్వంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

తిరుపతి జిల్లాలోని తూర్పు మండలాలు ధాన్యాగారంగా ప్రసిద్ధి చెందాయి. ముఖ్యంగా శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, బుచ్చినాయుడుకండ్రిగ, కేవీబీపురం, సత్యవేడు, వరదయ్యపాళెం, పిచ్చాటూరు, నాగలాపురం, నారాయణవనం తదితర మండలాల్లో రబీ సీజనులో వేలాది ఎకరాల్లో వరి పంట సాగు చేస్తారు. ఇందులో చాలా మంది తెలుగుగంగ కాలువపై ఆధారపడి సాగు చేస్తారు. అయితే ఈ ఏడాది రబీ సీజను ఆరంభంలో ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో వర్షం తక్కువగా కురిసింది. ఖరీఫ్ లో కూడా లోటు వర్షపాతం నమోదైంది. వందేళ్ల చరిత్రలో ఈ ఖరీఫ్ లో అతి తక్కువ వర్షపాతం నమోదైంది. ఈ కారణంగా కండలేరు జలాశయంలో కూడా నీటిమట్టం తగ్గి పోయింది. వర్షాభావంతో కండలేరు నీటిని తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలని... తెలుగుగంగ ఆయకట్టు రైతులు సాగు పంటలు సాగు చేయొద్దని ఆ శాఖ అధికారులు సూచించారు. ఈ నేపథ్యంలో రబీ సీజను ఆరంభమైనా తెలుగుగంగ ఆయకట్టు రైతులు వరి సాగు చేయడానికి సాహసించలేదు. ఇదే అదనుగా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. రబీ సీజను ఆరంభమైనా రైతుల అవసరాలకు తగిన విధంగా ప్రభుత్వం విత్తనాలను అందుబాటులో ఉంచలేదు. రైతు భరోసా కేంద్రాల్లో నామమాత్రంగా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచారు. రైతుల అవసరమైన విత్తనాలు, ఎరువులు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో లేకపోవడంతో మొదట్లో కూడా రైతులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించాల్సి వచ్చింది.

తుఫాను రాకతో....

బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాను ప్రభావంతో తూర్పు మండలాల్లో భారీ వర్షాలు కురిశాయి. ఈ వర్షంతో శ్రీకాళహస్తి నీటిపారుదల శాఖ పరిధిలో 11మండలాల్లో గల 905 చెరువులు పొంగి పొర్లుతున్నాయి. ఇక కాళంగి, అరణియార్ జలాశయాలు కూడా నిండి పోయాయి. ఈ నేపథ్యంలో అన్నదాతలు సాగుకు సిద్ధమయ్యారు. అయితే వారికి అందుబాటులో విత్తనం లేదు. ఈ కారణంగా రైతులు విత్తనం కోసం ప్రైవేటు వ్యాపారుల వద్దకు క్యూ కడుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో గల ఓ వ్యాపారి గురువారం ఒక లారీ వరి విత్తనం తెప్పించారు. ఇది నాణ్యతగా ఉండటంతో విత్తనం కోసం రైతులు ఎగబడ్డారు. ఈ వ్యాపారి వద్దకు శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, కేవీబీపురం, బుచ్చినాయుడుకండ్రిగ తదితర మండలాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు తరలివచ్చారు. విత్తనం తక్కువగా ఉండటం... రైతులు పెద్ద సంఖ్యలో రావడంతో తొక్కిసలాట జరిగింది. విత్తన వ్యాపారి కూడా వీరిని నియంత్రించడానికి సాధ్యం కాలేదు. విత్తనం వేయడం ఇప్పటికే ఆలస్యం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

పంట దెబ్బతిన్న వారికే రాయితీ విత్తనాలు

విత్తనం కోసం రైతులు ఇబ్బంది పడుతున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తోంది. మిచౌంగ్ తుఫానుతో పంట దెబ్బతిన్న వారికి మాత్రమే రాయితీ విత్తనాలు ఇవ్వడానికి వ్యవసాయశాఖ సన్నాహాలు చేస్తోంది. తుఫానుతో పంట నష్టపోయిన వారికి కేఎన్ఎం, నెల్లూరు క్రాస్ విత్తనాలు మాత్రమే రాయితీపై ఇస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఈ రకం విత్తనాలపై రైతులు ఆసక్తి చూపడం లేదు. అయినా ఇవే ఇస్తామని ప్రభుత్వం మొండిగా చెబుతోంది. ఈ కారణంగా అన్నదాతలు విత్తనం కోసం ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి అన్నదాతలకు రాయితీపై నాణ్యమైన విత్తనాలు, ఎరువులు రైతు భరోసా కేంద్రాల ద్వారా సరఫరా చేయాల్సి ఉంది.

సార్' వ(ఇ)స్తారన్న ఆశతో..!

'మిచౌంగ్' తుపాను బాధితుల నిరీక్షణ

దొరవారి సత్రం మండలంలోని మీ జూరు, కారికాడు, వేలుకాడు గ్రామాలకు వెళ్లే ఆర్ అండ్ బి రహదారికి భారీ గండి

నేడు సీఎం జగన్మోహన్ రెడ్డి రాక

ప్రజాశక్తి -కోట

కోట మండలంలోని విద్యానగర్ ప్రాంగణలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శుక్రవారం ఉదయం 10.30 గంటలకు రానున్నారు. వాకాడు మండలంలోని బాలిరెడ్డి పాలెం తుఫాను పర్యటన నేపథ్యంలో ఆయన వస్తున్నట్లు అధికారులు తెలియజేశారు. వాకాడు మండలంలోని బాలిరెడ్డి పాలెం సమీపంలో స్వర్ణముఖి వంతెన వద్ద వరద ముంపుకు గురైన ప్రాంతాన్ని పరిశీలించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం ముందస్తుగా జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి పర్యవేక్షణలో బాలిరెడ్డి పాలెంలో వంతెన వద్ద వరద ముంపుకు గురైన ప్రాంతాన్ని తనిఖీ చేశారు. మొట్టమొదటిగా విద్యానగర్ హెలిప్యాడ్ వద్ద చేరి అనంతరం రోడ్డు మార్గంలో బాలిరెడ్డిపాలెంకు సీఎం కాన్వాయ్ ద్వారా చేరుకుంటారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాకతో హడావుడిగా హెలిప్యాడ్ నిర్మాణ పనులు, హెలిప్యాడ్ చుట్టూ పరిసర ప్రాంతాలలో పోలీసుల డాగ్ స్క్వాడ్ తో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అంతేకాకుండా విద్యానగర్లోని కాలేజ్ రోడ్డు మీదుగా గాంధీ బొమ్మ వద్ద రోడ్డు మార్గమంతా స్థానిక పంచాయతీ అధికారుల పర్యవేక్షణలో పంచాయతీ సిబ్బంది ద్వారా పరిశుభ్రత వాతావరణన్ని తీసుకొచ్చారు. ఆయనతోపాటు జాయింట్ కలెక్టర్ బాలాజీ, గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్, జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి ఉన్నారు.

సిఎం పర్యటన ఏర్పాట్లలో కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, ఎస్‌పి పరమేశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తిరుపతి జిల్లా వాకాడు మండలంలో తుపాను నష్ట పరిశీలన చేయనున్నారు. జిల్లాలో పెద్దమొత్తంలో వరిపైరు నీళ్లల్లో మునిగిపోయి కుళ్లిపోయింది. ఇసుక మేటలతో, వరద నీటితో పొలాలు నిండి ఉన్నాయి. పొలాలకు గండి కొట్టి పంపించాలని ప్రయత్నం చేసినా చుట్టూ వరద నీరే ఉండడంతో ఎటు పంపించాలో రైతన్నకు దిక్కుతోచని పరిస్థితి. మరోవైపు నష్టం అంచనా ఏ విధంగా వేస్తారోనన్న దిగులు అన్నదాతను కుంగదీస్తుంది. ఇప్పటికే దాదాపు ఎకరాకు 40వేలకు పైన పెట్టుబడులు పెట్టిన్న రైతులు ప్రభుత్వం ఎంత ప్రకటిస్తుందోనన్న టెన్షన్ వారిలోనెలకొంది. ఎకరాకు కనీసం 30వేలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు డిమాండ్‌చేశారు. బాధితులను ఆదుకోవాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో గూడూరులో నిరసన తెలిపారు. హెక్టార్‌కు 30వేలివ్వాలని టిడిపి నాయకులు నరసింహయాదవ్ విజ్ఞప్తి చేశారు. కరెంట్ సరఫరా పునరుద్ధరించాలని, రహదారులను వెంటనే మరమ్మతులు చేయాలన్న డిమాండ్లు ముందుకొస్తున్నాయి. మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల నష్టపరిహారం ఇచ్చి, రెండు సెంట్ల స్థలం ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నారు. మరి 'సార్' వచ్చి 'ఏం ప్రకటిస్తారో' వేచి చూడాల్సిందే. అయితే సిఎం పర్యటన కవరేజ్‌కు మీడియాకు అనుమతి లేదు. కేవలం లైవ్‌లో తిలకించాల్సిందే.

నిఖిల్ వర్మ మృతదేహం లభ్యం

బాలుడి కుటుంబానికి 20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి:సిపిఎం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

మంగళవారం మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతి కేబిఆర్ నగర్ వద్ద వాగులో కొట్టుకుపోయిన నిఖిల్ వర్మ మృతదేహం లభ్యం అయింది. రెండు రోజులు తర్వాత నీటి ఉధతి తగ్గడంతో బాలుడు కోసం వెతుకులాట కొనసాగించారు. కెబిఆర్ నగర్ పెద్ద కాలువలో బాలుడు మతదేహం చిక్కుకుపోయింది. దీనిని గుర్తించిన స్థానికులు, రెస్క్యూ సిబ్బంది బాలుడు నిఖిల్ వర్మ మతదేహాన్ని వెలికి తీశారు. కొడుకు మతదేహాన్ని చూసిన తండ్రి ఆనంద్, తల్లి చిట్టి, బంధువులు రోదనతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది. ఘటనపై తిరుచానూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి శవ పంచనామా నిమిత్తం రూయా ఆస్పత్రికి తరలించామని సిఐ శివప్రసాద్ తెలిపారు. బాలుడి మృతిపట్ల సిపిఎం తిరుపతి నగర కార్యదర్శి సుబ్రమణ్యం సంతాపం వ్యక్తం చేశారు. బాలుని కుటుంబానికి 20 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను ఇస్తూ 2 సెంట్ల భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రజా ప్రతినిధులకు, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్నామన్నారు.

బాలుని మృతదేహం

శ్రీవాణి ట్రస్ట్ మార్గదర్శకాలు గాలికొదిలేస్తారా?: నవీన్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

టీటీడీకి డిప్యూటేషన్‌పై వచ్చిన అధికారులు కొందరు నియంతల్లా వ్యవహరిస్తూ శ్రీవారి ప్రతిష్టతకు భంగం కలిగిస్తున్నారని, వారి తీరుమారాలని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్ కుమార్‌రెడ్డి ఓ ప్రకటనలో హెచ్చరించారు. తిరుమల శ్రీవారి భక్తుల, స్థానికుల, టిటిడి ఉద్యోగస్తుల, అర్చకుల సహనాన్ని చేతకానితనంగా భావించొద్దని, శ్రీవాణి ట్రస్టును ఆదాయ వనరుగా మార్చేస్తున్నారన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ఏర్పాటు చేయ్యమని, దేశం అంతా ఆలయాలు నిర్మాణం చేయాలని ఏ భక్తుడు కోరాడన్నారు. కేవలం వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకోవడానికి పరిమితికి మించి శ్రీవాణి టికెట్లు విక్రయాలు చేస్తున్నారన్నారు. సామాన్య మధ్యతరగతి భక్తులకు శ్రీవారి సంతృప్తికర దర్శనాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు.

రైతులను వెంటనే ఆదుకోవాలి :సిపిఎం

ప్రజాశక్తి - కెవిబిపురం

తుపాను కారణంగా నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని సిపిఎం నాయకులు దాసరి జనార్ధన్, నాగరాజు డిమాండ్ చేశారు. వేరుశనగ, కూరగాయలు, పూలతోటలు, కొబ్బరితోటలకు పూర్తిస్థాయిలో నష్టం వాటిల్లిందన్నారు. రోడ్లు వంతెనలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. కళత్తూరు కలుజు తెగి వరద ఉధృతికి కలత్తూరు, కాట్రపల్లి, మహదేవపురం గ్రామాల్లో పంట నష్టం వాటిల్లింది. అధికారులు స్పందించి తుపాను బాధితులందరికీ నష్టపరిహారం అందించాలని డిమాండ్‌చేశారు. గిరిజన కుటుంబాలకు తూతూమంత్రంగా సరుకులు ఇచ్చి సరిపెట్టేస్తారా? అని ప్రశ్నించారు.



గూడూరులో సిపిఎం వినతి

బిఎన్ కండ్రిగ : పంట నీట మునిగిన రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం నాయకులు నలుగురు రమణయ్య, బాల గురవయ్య, జికె రమణయ్య, పాల్ డిమాండ్‌చేశారు. చిన్నాయగుంట, బంగ్లాతోట, జంపుగోళం, తహనగర్, పెద్దపాలువేడు, జీవన్‌కండ్రిగ, పూసలపల్లి, కుంభాకం తదితర గ్రామాల్లో పంట నీట మునిగిందని, కరెంట్ సరఫరా నిలిచిపోయిందని తెలిపారు.అరిగిన కండ్రిగలో పాత ఇందిరమ్మ కాలనీ ఇళ్లు మొత్తం ఉరుస్తున్నాయని తెలిపారు. విద్యుత్ సౌకర్యం పునరుద్ధరించి, ఇళ్లకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

గూడూరు రూరల్: తుపాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన నిరాశ్రయులకు, రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం నాయకులు జోగి శివకుమార్ డిమాండ్‌చేశారు. డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఇళ్లలో వరదనీరు చేరడంతో పప్పుదినుసులు, బియ్యం, పుస్తకాలన్నీ వరద తాకిడికి కొట్టుకుపోయాయన్నారు. తినడానికి తిండిలేక, బట్టల్లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పొలాల్లో ఇసుక మేట వేసి వరి పైరు పనికి రాకుండా పోయిందన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు 30వేలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. బివి రమణయ్య, ఎస్.సురేష్, బి.గోపీనాథ్, అడపాల ప్రసాద్, నారాయణ, బి.చంద్రయ్య పాల్గొన్నారు.

సబ్‌కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ నిరసన

గూడూరు టౌన్ : మిచౌంగ్ తుపానుతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంటా శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. గురువారం గూడూరు పట్టణంలోనీ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు డివిజన్ పరిధిలో నిమ్మ, సవక, బొప్పాయి, వరి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వెంటనే ఎకరాకు 30 వేలరూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. గూడూరు పట్టణ గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం లేక ఇప్పటికీ అంధకారంలో ఉన్నారన్నారు. తాగు నీటి కొరకు ప్రజలు అవస్థలు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రములో సర్వేపల్లి ఇంఛార్జి చంద్ర శేఖర్, చిల్లకూరు మండల అధ్యక్షులు వేమయ్య, గూడూరు మండల అధ్యక్షులు బండి భాస్కర్ రెడ్డి, దర్శి నాగభూషణము శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వ వైఫల్యం : టిడిపి

పిచ్చాటూరు : తుపాను వల్ల నష్టపోయిన బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని టిడిపి అధ్యక్షులు నరసింహులు యాదవ్ విమర్శించారు. రామగిరి, రామాపురం, పిచ్చాటూరు గ్రామాల్లో పట్టా భూములు నాలుగు అడుగుల మేర కోతకు గురయ్యాయని రైతులు చెబుతున్నా సిఎం పట్టించుకోకపోవడం ఎంతవరకూ సమంజసం అన్నారు. టిడిపి హయాంలో రైతులకు హెక్టార్‌కు 20వేలు నష్టపరిహారం అందించామని, వైసిపి హయాంలో 15వేలే ఇచ్చారన్నారు. ప్రస్తుతం హెక్టార్‌కు 30వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అరణియార్ ప్రాజెక్టు గేట్లు ఎత్తేయడం వల్ల లక్ష చేప పిల్లలకు గాను పది లక్షల చేప పిల్లలు సముద్రం పాలయ్యాయని అధికారుల చేత చెప్పించడం సమంజసం కాదన్నారు. మాజీ ఎఎంసి ఛైర్మన్ డి.ఇలంగోవన్‌రెడ్డి, నారాయణవనం మండల అధ్యక్షులు గిరిబాబు, అరుల్ ప్రకాష్ పాల్గొన్నారు.

అత్యాధునిక టెక్నాలజీ ఆర్వి డిజిటల్స్ సొంతం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

అత్యాధునిక టెక్నాలజీతో వినియోగదారులకు కంపెనీ ఉత్పత్తులను ఆకర్షణీయ రీతిలో డిజిటల్ డిజైన్స్ ప్రింటింగ్ చేసి పబ్లిసిటీ ఇస్తున్న ఆర్వి డిజిటల్స్ దేశంలోని మొట్టమొదటిసారిగా అత్యాధునిక టెక్నాలజీతో ఫుజీ ఫిలిం సంస్థ రూపొందించిన రెటరియా ఈసీ 1100 నూతన యంత్రాన్ని ప్రారంభించింది. గురువారం తిరుపతి-కరకంబాడి మార్గంలోని మంగళం రవాణా శాఖ కూడలి వద్ద గల ఆర్వి డిజిటల్స్ ప్రధాన కార్యాలయంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాధాకష్ణ, ఫుజి ఫిలిం సంస్థ ప్రతినిధులు హాజరై రెటరియా ఈసీ 1100 నూతన యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్వి డిజిటల్స్ ఎండి రాధాకష్ణ మీడియాతో మాట్లాడుతూ గత 30 సంవత్సరాల అనుభవంతో డిజిటల్ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆర్వి డిజిటల్స్ లో తగిన మార్పులు చేసుకుంటూ ప్రారంభించిన మూడున్నర సంవత్సరాలలోనే తిరుపతి నుండి రాయలసీమ, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్పొరేట్ సంస్థలకు సంబంధించిన గ్లో సైన్ బోర్డ్స్, ఎల్ఈడి బోర్డ్స్, ఫ్యాబ్రిక్ బోర్డ్స్, షోరూం డిస్ప్లే, క్లాడింగ్ వర్క్స్, కంప్లీట్ బ్రాండింగ్ లను ఆర్వి డిజిటల్స్ లో తయారు చేస్తున్నామన్నారు. దేశంలో ఏ డిజిటల్ కేంద్రంలో లేనివిధంగా ఆర్ వి డిజిటల్స్ లో ప్రపంచంలోనే పేరుగాంచిన ఫుజి ఫిలిం సంస్థ రూపొందించిన అత్యాధునిక టెక్నాలజీతో రెటరియా ఈసీ 1100 యంత్రాన్ని 60 లక్షల వెచ్చించి జపాన్ దేశం నుండి దిగుమతి చేసుకున్నామన్నారు. ఈ యంత్ర సహాయంతో ఒక నిమిషానికి 100 షీట్లను ఆకర్షణీయంగా డిజిటల్ ప్రింటింగ్ చేయొచ్చన్నారు. ఇప్పటివరకు దాదాపు మూడు కోట్ల రూపాయలకు విలువైన నూతన టెక్నాలజీతో కలిగిన డిజిటల్ ప్రింటింగ్ ఎక్విప్మెంట్ ను ఆర్వి డిజిటల్స్ లో వినియోగిస్తున్నామన్నారు. యజమానిలా కాకుండా కార్మికులు అందరితో కలిసి ఖచ్చితమైన నైపుణ్యతతో వినియోగదారుల సంతప్తే లక్ష్యంగా ఆర్వి డిజిటల్స్ పనిచేస్తుందన్నారు. ఆర్వి డిజిటల్స్ సేవలు ఉపయోగించుకుంటూ వ్యాపార అభివద్ధి చేసుకోవాలని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాధాకష్ణ విజ్ఞప్తి చేశారు.

టిటిడి సహకారంతో...

శెట్టిపల్లి రోడ్డుకు మహర్దశ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

దశాబ్దాల కల నిజం కాబోతోంది.. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మంగళం పరిసర కాలనీలకు అనువుగా ఉండేలా శెట్టిపల్లి మార్గాన్ని పునరుద్ధరించి 80 అడుగుల రోడ్డు వేసేందుకు ఇటీవల జరిగిన టిటిడి పాలక మండలిలో తీర్మానం చేశారు. శెట్టిపల్లి మార్గాన్ని విస్తరించేందుకు 15.12 కోట్ల రూపాయల నిధులను కేటాయించారు. మంగళం ఆర్‌టీఓ కార్యాలయ కూడలి నుండి శెట్టిపల్లి రైల్వేగేటు వరకు, నారాయణాద్రి హాస్పిటల్ పక్కనున్న మార్గం నుండి జాతీయ రహదారిని కలుపుతూ 2.90 కి.మీ నూతన రోడ్డు నిర్మాణం చేయనున్నారు. ఈ రోడ్డు నిర్మాణంతో తిరుపతికి వచ్చే యాత్రికులకు సౌకర్యంతో పాటుగా నగర వాసులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ కష్టాలు తీరుతాయని నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి ఇది వరకే స్పష్టం చేశారు. ఈ పనులను ప్రారంభించేందుకు గురువారం కాంట్రాక్టర్ గ్యారసన్‌వైఎస్ఎన్(జెవి) కన్‌స్ట్రక్షన్స్ అధినేత వై.రమేష్ నాయుడు రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడానికి జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు. మార్కింగ్ చేస్తూ స్థానికంగా శెట్టిపల్లి మార్గ భౌగోళిక పరిస్థితిని పరిశీలించారు. శెట్టిపల్లి మార్గాన్ని నాణ్యతగా నిర్మిస్తానని రమేష్ నాయుడు చెప్పారు.

శెట్టిపల్లి మార్గం.....

శెట్టిపల్లి మార్గం రేణిగుంట రోడ్డు మార్గం నుండి మంగళం జిల్లా రవాణాశాఖ కార్యాలయ కూడలిని కలుపుతుంది. చిన్నపాటి ఉద్యోగులు, గృహ నిర్మాణం కోసం ఇసుక, గులక వంటి వాటి రవాణా కోసం ఎక్కువగా ఈ మార్గాన్ని వినియోగిస్తారు. మరోవైపు నేరాలకు అడ్డాగానూ గతంలో ఉండేది. ఈ మార్గంలో వీధిలైట్లు ఉండవు. ఇదే అదునుగా గతంలో ఎక్కడో హత్యచేసి ఈ మార్గంలోని కల్వర్టుల్లో తోసేసి వెళ్ళిపోయేవారు అగంతకులు. అసౌకర్యంగా ఉన్న ఈ మార్గాన్ని ప్రస్తుతం 80 అడుగుల వెడల్పాటి మార్గంగా మార్చుతున్నందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దశాబ్దాల కలకు శ్రీకారం

రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయి :

ప్రళయకావేరి నారాయణరెడ్డి, వైసిపి



శెట్టిపల్లి మార్గం 80 అడుగుల విస్తరణ చేసి అందుబాటులోకి తీసుకొస్తే ఈ మార్గంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయి. చాలా కాలంగా శెట్టిపల్లి మార్గానికి పంచాయతీ నిధులను ఉపయోగించి గ్రావెల్ రోడ్డును వేస్తూవచ్చాం. ఇప్పుడు టీటీడి ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డి భక్తులకు, స్థానికులకు ఉపయోగపడేలా నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గది. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చొరవతో ఎన్నడూ లేని విదంగా మంగళం ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలను చేసాం.

వరద బాధిత నిరాశ్రయులకు ఆపన్న హస్తం

ప్రజాశక్తి - బిఎన్ కండ్రిగ

తుపాను కారణంగా సర్వం కోల్పోయిన కుటుంబాలను పరామర్శిస్తూ, ధ్వంసమైన రహదారులను పరిశీలిస్తూ, పంట నష్టం అంచనా వేస్తూ ఎంఎల్‌ఎ ఆదిమూలం గురువారం సుడిగాలి పర్యటన చేశారు. అధికారులు నష్టం అంచనా వేసి, నివేదికల తరువాత వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వంద మంది వరద బాధితులకు ఆహారం అందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భార్గవి, మండల కన్వీనర్ ఆరణి విద్యానాథరెడ్డి, జొన్నల గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. కొత్తపాలెం పంచాయతీలో నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కరెంట్ స్తంభాలు పడిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సర్పంచి దంపతులు హరిప్రసాద్, సుబ్బరత్నమ్మలు తాగునీటి ట్యాంకర్లను తెప్పించి సరఫరా చేశారు. వారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

గూడూరు రూరల్ : తిప్పవరప్పాడు, చెన్నూరు గ్రామాల్లో ఎంఎల్‌ఎ వరప్రసాద్‌రావు, స్వచ్ఛాంధ్ర సంస్థ ఛైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ పర్యటించారు. పంటపొలాలు పరిశీలించారు. ప్రభుత్వపరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. వాటర్ ప్లాంట్ల నిర్వాహకులు తాగునీటిని అధిక మొత్తానికి విక్రయిస్తున్నారని, నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను ఆదేశించారు.

నిత్యవసర వస్తువులు పంపిణీ

వరదయ్యపాలెం : మండలంలో బిజిఆర్, గోపాలరావు గిరిజన కాలనీల్లో నిత్యవసర వస్తువులను గురువారం సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గౌరీ శంకర్, ఎస్సై నాగార్జున రెడ్డి పాల్గొన్నారు

'యువనేస్తం' అసోసియేషన్ ఆధ్వర్యంలో...

శ్రీకాళహస్తి రూరల్ : తుపాను సష్టించిన బీభత్సంలో మండలంలోని రామాపురం పంచాయతీ భైరవ ఎస్టి కాలనీలో నివసిస్తున్న కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. యువ నేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు మునిశేఖర్ తీవ్రంగా నష్టపోయిన ఎస్టి కాలనీవాసులకు ప్రతి ఇంటికీ 25 కేజీల బియ్యం, అలాగే నిత్యవసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేశారు. మండల కోఆర్డినేటర్ నాగమణి, వాలంటీర్లు పాల్గొన్నారు.

బాధితులకు పోతుగుంట రాజేష్ చేయూత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వర ఆలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు పోతుగుంట గురవయ్యానాయుడు కుమారుడు డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు గురువారం తుఫాను బాధితులకు చేయూత అందించారు. మిచౌంగ్ తుఫాను కారణంగా తొట్టంబేడు మండలం ఇలగనూరు పంచాయతీ గురవయ్య నాయుడు ఎస్టీ కాలనీలో బతుకు కోల్పోయారు. ఇది తెలుసుకున్న డాక్టర్ పోతుగుంట రాజేష్ నాయుడు సుమారు 50 కుటుంబాల గిరిజనులకు నెల రోజులకు సరిపడా బియ్యం, పప్పు దినుసులు అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు ఉన్నారు.

శ్రీకాళహస్తి: తుఫాను బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలుగుదేశం మహిళా నేత బొజ్జల రిషితారెడ్డి డిమాండు చేశారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా గురువారం ఆమె శ్రీకాళహస్తి పురపాలక సంఘం 35వ వార్డు పరిధిలో గల ఏఎంపుత్తూరులో పర్యటించారు. శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయకుమార్, క్లస్టర్ ఇంచార్జి కంఠా రమేష్, యూనిట్ ఇంచార్జి ఆర్ముగం, వార్డు ఇంచార్జి దొరబాబు, ఈశ్వర్ రెడ్డి, ఆనంద్ గౌడ్, సుబ్రహ్మణ్యం రెడ్డి, రాంబాబు, మల్లి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఏర్పేడు: ఇసుక తాగేలి గ్రామపంచాయతీ రామాపురం గ్రామం లో సిపాయి వరద భరోసా కార్యక్రమంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, మండల ఇంచార్జ్ గున్నేరి కిషోర్ కుమార్ రెడ్డి, సర్పంచ్ కందాటి గుర్రమ్మ, ఎంపిటీసీ కష్ణవేణమ్మ పాల్గొన్నారు.

క్యాంపస్ : రామచంద్రాపురం మండలం కమ్మపల్లి పంచాయతీ సిద్దేశ్వర ఎస్టీ కాలనీ, నెన్నూరు, రామాపురం పంచాయతీల్లోని వరద బాధితులకు గురువారం చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి చేతులు మీదుగా నిత్యావసర వస్తువుల పంపిణీ చేశారు. బాధిత కుటుంబాలకు 25 కేజీల బియ్యం, కందిపప్పు, వంట నూనె, ఉల్లగడ్డలు, ఎర్రగడ్డలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ప్రవీణ్ కుమార్, తహశీల్దారు జీసీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జగన్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి : టీఎన్ఎస్ఎఫ్

ప్రజాశక్తి-క్యాంపస్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని గురువారం టీఎన్ఎస్ఎఫ్ నాయకులు యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్‌రాయల్, ప్రధాన కార్యదర్శి మైలారి అశోక్ మాట్లాడుతూ విద్యార్థులందరి పూర్తి బాధ్యత తీసుకొని చదివిస్తానని మాట ఇచ్చి నెరవేర్చలేదన్నారు. గడిచిన నాలుగేళ్లుగా విద్యా వ్యవస్థను నీరుగార్చారని మండిపడ్డారు. నాణ్యమైన విద్య కోసం విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. గడిచిన నాలుగున్నరేళ్లలో దాదాపు 7.50లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి తరలి పోయారని అసహనం వ్యక్తం చేశారు. దాదాపు 120కిపైగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసు కున్నట్లు చెప్పారు. ఇవన్నీ జగన్‌రెడ్డి హత్యలు కావా అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చాక 82లక్షల మంది విద్యార్థులుంటే కేవలం 40లక్షల మందికి మాత్రమే అమ్మ ఒడి ఇచ్చి, అందులోనూ రూ.2వేలు తగ్గించి రూ.13వేలకు కుదించారన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ విధానంలో విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. విద్యా కానుక పేరటి భారీ అవినీతికి తెర లేపారన్నారు. వర్సిటీలను వైసీపీ కార్యాలయాలుగా మార్చారని మండిపడ్డారు. విద్యార్థులు అసలెందుకు నమ్మాలి ఈ జగన్‌ను అంటూ దుయ్యబట్టారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు వెంకటేష్‌యాదవ్, లక్ష్మణ్, బాబు, నాగేంద్ర, ఇంద్ర, శ్రీకాంత్, గురు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-రామచంద్రాపురం: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని రామకృష్ణ మిషన్ కార్యదర్శి సుకతానందాజీ మహారాజ్ కోరారు. గురువారం మండలంలోని వెంకట్రామాపురం గ్రామంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కాలేజ్ నందు బి ఫార్మసీ, ఫార్మా డీ కోర్సులలో నూతనంగా చేరిన విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడానికి పట్టుదలతో కష్టపడి చదవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.నిరంజన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలను ఎంపిక చేసుకునేటప్పుడే మంచి కళాశాలలను ఎంచుకుంటే, ఆ కళాశాలలే మీ విద్యాభివృద్ధికి, ఉపాధి అవకాశాలు కల్పించడంలో తోడ్పాటు నిస్తుందన్నారు. నేటి సమాజంలో ఫార్మా రంగంలోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి పరిచయ కార్యక్రమం జరిగింది, కళాశాల విద్యార్థినులచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సుక్రుతానందాజీ మహారాజు కళాశాల యాజమాన్యం దుశ్శాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ డాక్టర్ బి.సుమలత, కళాశాల బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థినిలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సిపాయి భరోసా

ప్రజాశక్తి-ఏర్పేడు: మండలంలోని కష్ణంపల్లికి చెందిన సులోచనమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ మేరకు ఆమె కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యాం 40నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ బాబు, సర్పంచ్ రాజేశ్వరి, కెరటారెడ్డి, బలరామిరెడ్డి, మురగారెడ్డి, దాము, పెంచలరెడ్డి, చలపతి, మునిరామిరెడ్డి, మునయ్య పాల్గొన్నారు.

దేశ రక్షణకు సాయుధ దళాల కృషి అజరామరం

ప్రజాశక్తి-క్యాంపస్: భారత దేశ రక్షణకు సాయుధ దళాలు చేస్తున్న కృషి అజరామరమేనని ఎస్వీ కళాశాల ప్రిన్సిపల్ ప్రకాష్‌బాబు అన్నారు. గురువారం కళాశాలలో భారత సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం సాయుధ దళాలు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. శత్రువుల నుంచి దేశాన్ని రక్షిస్తూ వారు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ వారి కుటుంబాలకు అండగా ఉన్నామని గుర్తు చేస్తున్నామన్నారు. భారత సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని కళాశాలలో అధ్యాపక, అధ్యాపకేతర, విద్యార్థుల సహకారంతో విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ 29వ బెటాలియన్ కేర్ టేకర్ ఆఫీసర్, పి.రవికుమార్, ఎన్‌సిసి కాడేట్స్ పాల్గొన్నారు.

ప్రతి పౌరుడూ ఓటరుగా నమోదు కండి : జనసేన నేత వినుత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: 18ఏళ్ల వయస్సు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావాలని శ్రీకాళహస్తి జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కోటా వినుత సూచించారు. గురువారం ఆమె స్థానిక బస్టాండు ప్రాంతంలో ఓటరు నమోదు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓటు లేని వారికి ఓటరు నమోదు చేయించారు. కార్యక్రమంలో శివకుమార్, గణేష్, చిరంజీవి, రవికుమార్ రెడ్డి, చంద్రశేఖర్, లక్ష్మి, రాజ్యలక్ష్మి, కవిత పాల్గొన్నారు.

క్రీడాకారునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-క్యాంపస్: జాతీయ స్థాయి టైక్వాండో క్రీడాకారునికి తుడా ఛైర్మన్ మోహిత్‌రెడ్డి ఆర్థిక సాయాన్ని అందజేశారు. గురువారం తుమ్మలగుంటలోని మోహిత్‌రెడ్డి నివాసం వద్ద తిరుపతిరూరల్ మండలం లింగేశ్వర్ నగర్‌కు చెందిన క్రీడాకారుడు మహేష్‌కు రూ.20వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కాగా మహేష్ జాతీయస్థాయిలో 2022లో నేపాల్‌తో, ఆ తరువాత ఢిల్లీ క్రీడా అకాడమీలో ఉంటూ 2024 ఒలంపిక్స్ పోటీలకు సిద్ధమవుతున్నాడు. జాతీయ స్థాయి ప్రతిభ చూపుతున్న మహేష్‌ను మోహిత్‌రెడ్డి అభినందించారు. 2024 ఒలంపిక్స్‌లో విజేతగా నిలవాలని ఆకాంక్షించారు.

ముక్కంటి సేవలో విశ్రాంత ఐఏఎస్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: స్థానిక శ్రీకాళహస్తీశ్వరాలయానికి గురువారం విశ్రాంత ఐఏఎస్ అధికారి బీపీ ఆచార్య విచ్చేశారు. ఆలయ అధికారులు ఈయనకు దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం పలికారు. స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, అధికారులు పాల్గొన్నారు.

విప్పమానుపట్టెడలో జల జీవన్ కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి-రేణిగుంట: విప్పమాను పట్టడు గ్రామపంచాయతీ వేమాపురం సంజీవరెడ్డి కాలనీ నందు సర్పంచ్ లక్ష్మీపతి రెడ్డి ఆధ్వర్యంలో జలజీవన్ కమిటీని ఏర్పాటు చేశారు. గురువారం మండలంలోని గ్రామపంచాయతీ పరిధిలోని వేమాపురం సంజీవరెడ్డి కాలనీ నందు జరిగిన సర్పంచ్ ఆధ్వర్యంలో కమిటీ నందు తొమ్మిదిమంది గ్రూప్ సభ్యులను గ్రామ సచివాలయం సెక్రటరీ ఇంజనీర్ అసిస్టెంట్లు సభ్యులుగా చేరుస్తూ జలజీవన్ మిషన్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు వార్డు వాలంటీర్లు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కోట: పట్టణానికి చెందిన సాయి కృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయంగా టీడీపీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్ బాధిత కుటుంబానికి రూ.30వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. టీడీపీ నేత వెంట నాయకులు సురేష్‌బాబు, షేక్.సంసుద్దీన్, సురేష్, షేక్.నౌషద్ బాషాషా, మర్రిపోలయ్య ఉన్నారు.

దివ్యాంగులకు ట్రై సైకిల్ వితరణ



ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నారాయణవనం భవిత కేంద్రంలో జడ్పిటిసి సుమన్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యాశాఖాధికారులు ప్రభాకర్‌రాజు, గోవిందస్వామి మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేసించి పిల్లల - మనస్సులో మనోధైర్యాన్ని నింపాలని కోరారు. అనంతరం వికలాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో నారాయణవనం సర్పంచ్ దొర్రై, జీవన్, ఉపాధ్యాయులు విజయన్, భరత్ పాల్గొన్నారు.

డాక్టరేట్ గ్రహీతకు ఘన సన్మానం

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: బలిజ సంఘం సభ్యుడు డాక్టర్ ఇరుగు మునిరాజా రాయల్‌కి శ్రీలంక రాజధాని కొలంబోలో నీ.ది ఓపెన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ద్వారా ఎలక్ట్రోపతి వైద్యంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ చేసినందుకుగాను డాక్టరేట్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పుత్తూరు బలిజ సంఘం నాయకులు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు గోపిరాయల్, శివయ్య రాయల్, కృష్ణయ్య, రవికుమార్, గోపి, బాబు, రాజేంద్ర పాల్గొన్నారు.

తుపాను బాధితులను పరామర్శించేంత టైం లేదా సీఎం గారూ..!

- మాజీ ఎమ్మెల్యే కురుమల రామకృష్ణ

ప్రజాశక్తి-వెంకటగిరి: "పెళ్లిలకు హాజరైయ్యేంత సమయాన్ని తుపాను బాధితులను పరామర్శించేందుకు కేటాయించలేరా సీఎం గారూ" అంటూ వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గురువారం ఆయన స్థానిక టీడీపీ కార్యాలయంలో జనసేన కార్యకర్తలతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేవలం విడియో కాన్ఫరెన్స్‌కే పరిమితమై ప్రజల గోడును వదిలేశారని ఎద్దేవా చేశారు. గతంలో టీడీపీ హయాంలో తుపాను బాధితులను ఆదుకోవడంతో చంద్రబాబు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేవారన్నారు. ముందస్తు చర్యలు చేపట్టి అధికారులకు దిశానిర్దేశం చేసేవారన్నారు. వెంకటగిరి నియోజకవర్గంలో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని టీడీపీ కార్యకర్తలుగా తాము గుర్తించి అధికారులకు తెలియజేస్తామన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : వృద్ధాశ్రమంలోని వృద్ధులకు వైజెపి లయన్స్ క్లబ్ సభ్యులు రాజేంద్రప్రసాద్ దుప్పట్లు పంపిణీ చేశారు. గురువారం తన కుమారుడు రేవంత్‌చంద్ర జన్మదినం సం దర్భంగా శ్రీసాయిరాం ఛారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్‌వి. రావు, రాజేంద్రరెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల చదువు పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి

ప్రజాశక్తి-పాకాల: అధ్యాపకులతో పాటు తల్లిదండ్రులు కూడా విద్యార్థుల చదువుల పట్ల శ్రద్ధ చూపాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ మొహిద్దీన్ బాషా అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీకాం, బీఎస్సీ విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించిన ఈ సమావేశంలో విద్యార్థులకు కళాశాలలో చేపడుతున్న బోధన పరీక్షల గురించి వివరించామన్నారు. విద్యార్థుల హాజరు పరీక్షల్లో సాధించిన మార్కులు క్రమశిక్షణ గురించి తరగతుల వారీగా అధ్యాపకులు తల్లిదండ్రులకు తెలిపామన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సురేంద్ర, ఐక్యుఏసి సమన్వయకర్త రమేష్‌కుమార్, ఈశ్వర్‌బాబు పాల్గొన్నారు.

చేనేత కార్మికులను ఆదుకోండి

- కౌన్సిలర్ ఆదిశంకరయ్య

ప్రజాశక్తి-వెంకటగిరి: పట్టణంలోని ముంపు ప్రాంతాల్లోని చేనేత బాధితులను ఆదుకోవాలని 14వ వార్డు కౌన్సిలర్ ఆదిశంకరయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆయన డిప్యూటి తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ 14వ వార్డులోని బొగ్గుల మిట్ట, ఇందిరమ్మ కాలనీ, ధర్మాపురంలోని 120 కుటుంబాలకు చెందిన మగ్గాలు వద్ద గుంతల్లో నీళ్ల చేరిందన్నారు. దీంతో వారం రోజులుగా పనిలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఘనంగా డాక్టర్ జగదీష్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ప్రముఖ ఆర్థోపెడిషియన్ డాక్టర్ గుడ్లూరు జగదీష్ 68వ పుట్టినరోజు వేడుకలను గురువారం ఆయన స్వగహంలో ఘనంగా నిర్వహించారు. నాలుగు దశాబ్దాల కాలం పాటు ప్రజాసేవకై అంకితమై పనిచేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ జగదీష్ అని పలువురు కొనియాడారు. బర్డ్ హాస్పిటల్ డైరెక్టర్ గా సుదీర్ఘ కాలం పని చేస్తూ బర్డ్ హాస్పిటల్ ఖ్యాతిని దేశవ్యాప్తంగా తెలిసేలా చేశారన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ వైద్యునిగా సమాజం పట్ల మరింత బాధ్యతతో కార్యక్రమాలను నిర్వహిస్తానని స్పష్టం చేశారు. ఈ పుట్టినరోజు వేడుకలలో మారుతి హాస్పిటల్ అధినేత మారుతి, రాయలసీమ డ్రగ్స్ అధినేత దామోదరం, ఆంధ్ర సర్జికల్ అధినేత నరేంద్ర తదితరులు పాల్గొని డాక్టర్ జగదీష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

KKC INSTITUTE OF PG STUDIES (KKCM)
(Approved by AICTE, New Delhi & Affiliated to SVU, Tirupati)
KKC Nagar, PR Mangalam, Puttur– 517 584, Chittoor (Dist), A.P

ADMISSION NOTIFICATION FOR CATEGORY – 'A' & 'B' SEATS

Applications are invited from eligible candidates for admission into **I Year MBA** for the academic year 2023-24 under the **Spot** & **Management Quota** Seats.

Application & details can be downloaded from www.kkcmba.org or can be obtained from the college office. Filled –in application shall be submitted in the college on or before **13-Dec-2023**.

The eligibility, admission process and tuition fee are as per the existent rules of APSCHE and Govt. of A.P.

Contact: 77997 23307 | ICET CODE:KKCM

సాయం చేస్తూ..

బాధితులకు భరోసానిస్తూ..

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీ కేబీఆర్ నగర్ పరివాహక ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సహాయక చర్యల్లో భాగంగా నీట మునిగిన కేబీఆర్ నగర్ వాసులను యుద్ధ ప్రాతిపాదికన పంచాయతీ వైసిపి బాధ్యులు గుండ్రాజు శివశంకర్ రాజు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్ బాధిత ప్రజలను తిరుమల నగర్ సచివాలయం ప్రాంగణంలోని పునరావాస కేంద్రానికి తీసుకువచ్చి గత మూడు రోజులుగా బసతోపాటు ఆహార ఏర్పాట్లను చేశారు. వర్షపు నీరు తగ్గుముఖం పట్టడంతో గురువారం రాష్ట్ర ప్రభుత్వం వరద పరిహారంగా పది కుటుంబాలకు 2500 చొప్పున అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రసాద్ బాబు, వార్డు సభ్యులు రాము, విఆర్వో భూపతి, పంచాయతీ వైసిపి అధ్యక్షుడు రమేష్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

పిచ్చాటూరు: తుపాన్ ప్రభావంతో సర్వం కోల్పోయిన బాధితులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్నారు. మండలంలోని శివగిరి ఆదిఆంధ్రవాడ బాధితులకు ప్రభుత్వ నిత్యావసరాలను పంపించింది. తహశీల్దార్ మధుసూదన్ చేతుల మీదుగా వారికి సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు చలపతిరాజు, భాస్కర్‌నాయుడు, రమేష్‌రాజు, సర్పంచ్ కిరణ్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట: మండలంలోని అన్నమేడు పంచాయతీ గిరిజన కాలనీలో గురువారం ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మీ ప్రభుత్వం అందించిన నగదు, నిత్యావసరాలను పంపిణీ చేశారు. 43కుటుంబాలకు ఈ సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి, ఎంపీటీసీ ఆదెమ్మ, ఉప సర్పంచ్ అమరావతి, కార్యదర్శి గోపాల్, వీఆర్‌వో మురళి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

పుత్తూరుటౌన్: నారాయణవనం మండలంలోని పాలమంగళం దళితవాడ గ్రామస్తులకు ప్రభుత్వ సాయం కింద నగదు, నిత్యావసరాలను తహశీల్దార్ ప్రమీల, జెడ్పిటీసీ సుమన్‌కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీపతిరెడ్డి పాల్గొన్నారు.

ఏర్పేడు: మండలంలోని చిందేపల్లి గిరిజన కాలనీలో వరద బాధితులకు ప్రభుత్వం నుంచి అందించిన ఆర్థిక సహాయం నిత్యవసర వస్తువులను ఆ గ్రామ సర్పంచ్ చెన్నూరు పెంచలయ్య గురువారం సాయంత్రం బాధితులకు అందజేశారు. పూరి గుడిసెలు దెబ్బతిన్న 39 కుటుంబాలకు ఈ సాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో వీఆర్వో వెంకటరమణ, వీఆర్ఏ బాబు పాల్గొన్నారు.

పిచ్చాటూరులో నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న అధికారులు

నాయుడుపేటలో పంపిణీ చేస్తున్న ఎంపీపీ

ఏర్పేడులో బాధితులకు నిత్యావసరాలు ఇస్తున్న సర్పంచ్

శరణార్థులకు నిత్యావసరాలు, ఆర్థిక సాయం అందజేత

గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ప్రోత్సాహం

- "ఆడుదాం ఆంధ్రా" పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే చెవిరెడ్డి

ప్రజాశక్తి-క్యాంపస్: గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి పోస్టర్‌ను ఆయన నివాసం వద్ద ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ, వార్డు స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఐదు అంచెలుగా నిర్వహించే పోటీలలో ప్రతి ఒక్క క్రీడాకారుడు పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. ప్రభుత్వం క్రీడాకారులకు మంచి భవిష్యత్తును కల్పించాలన్న సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఈనెల 15వ తేదీ నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తుడా ఛైర్మన్ మోహిత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సరదాగా ఆడుకునే కబడ్డీ, కోకో, వాలీబాల్, షటిల్ బ్యాట్మింటన్, క్రికెట్ ఆటలను ప్రధానంగా ఇందులో పొందుపరచడం జరిగిందన్నారు. ఈ ఆటలు తెలిసిన క్రీడాకారులు పోటీలకు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా క్రీడాభివృద్ధి అధికారి, సయ్యద్ సాహెబ్, జిల్లా పీఈటీల సంఘం కార్యదర్శి బొందు సుబ్రమణ్యంరెడ్డి, స్విమ్మింగ్ కోచ్ చక్రవర్తి, రెజ్లింగ్ కోచ్‌లు సాయిసుమతి, హిందూజ, వాలీబాల్ కోచ్ మహజాజ్‌లు పాల్గొన్నారు.

రూ.2కోట్లతో మాడ వీధులకు విద్యుత్ దీపాలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగు మాడవీధుల (తేరువీధి, నెహ్రూవీధి, నగరివీధి, బజారువీధి)కు రూ.2కోట్లతో విద్యుత్ వెలుగులు నింపడానికి రంగం సిద్ధం అయింది. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి సూచన మేరకు ఆలయ నిధులతో ఈ విద్యుత్ వెలుగులు ఏర్పాటు చేయడానికి దేవదాయశాఖ ఉన్నతాధికారులు అనుమతులిచ్చారు. భక్తి భావన పెంపొందించే విధంగా ఈ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయనున్నారు. ఇందులో భాగంగా ఒక వీధిలో నందీశ్వరుడు, మరో వీధిలో ఏనుగు, మరొక వీధిలో సర్పం, ఇంకో వీధిలో సాలె పురుగు ఆకారాలు ఉండేవిధంగా విద్యుత్ వెలుగులు ఏర్పాటు చేయనున్నారు. ఇక నాలుగు వీధుల్లో సాధారణం (కామన్)గా త్రిశూలం ఏర్పాటు చేయనున్నారు. మాడవీధుల్లో విద్యుత్ వెలుగులు ఏర్పాటు చేయడానికి దేవదాయశాఖ అనుమతి ఇవ్వడంతో టెండర్ ప్రక్రియకు ఆలయ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇరవై రోజుల వ్యవధిలో టెండరు ప్రక్రియ పూర్తి చేసి విద్యుత్ దీపాల ఏర్పాటు పనులు ప్రారంభించనున్నారు.

పరిశోధనలో పశు శరీర నిర్మాణ శాస్త్రం కీలకం

- విక్రమ సింహపురి వర్సిటీ మాజీ విసి ఆచార్య జి.రాజారామిరెడ్డి

ప్రజాశక్తి-క్యాంపస్: పశువుల ప్రాథమిక అంశాలపై పరిశోధనలు చేయడానికి పశు శరీర నిర్మాణ శాస్త్రం ఎంతగానో ఉపయోగపడుతుందని సింహపురి విశ్వవిద్యాలయం నెల్లూరు మాజీ ఉపకులపతి ఆచార్య రాజారామిరెడ్డి పేర్కొన్నారు. ఎస్వీ పశువైద్య విశ్వవిద్యాలయంలోని పశు వైద్య కళాశాల ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న జాతీయ సదస్సు గురువారం ముగిసింది. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పశు శరీర నిర్మాణంలో వివిధ భాగాలను, వివిధ అంశాలను, పశువులలో వచ్చే వ్యాధులను నిర్ధారించేందుకు వివిధ రకాలైన ఆధునిక పద్ధతులను వినియోగించి పరిశోధనలో పురోగతి సాధించాలని పరిశోధకులకు సూచించారు. డాక్టర్ వ్యాస్, డాక్టర్ పివిఎన్ కిషోర్, డాక్టర్ టిఎస్ చంద్రశేఖరరావు, డాక్టర్ జగపతిరామయ్య, డాక్టర్ శాంత లక్ష్మి, డాక్టర్ రాజా, డాక్టర్ సుప్రియ, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బిఎల్వోల పాత్ర కీలకం

తిరుపతి టౌన్ : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పారదర్శకంగా ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని రాష్ట్ర కాలేజీ విద్య కమీషనర్, ఎన్నికల రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్ ఈ ఆర్ ఓ లను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు ఎన్నికల రోల్ అబ్జర్వర్ పోలా భాస్కర్ ఈ ఆర్ ఓ లు, పొలిటికల్ పార్టీ నేతలతో కలసి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ- 2024 పక్రియ పై సమావేశం నిర్వహించారు. రోల్ అబ్జర్వర్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రక్రియలో బిఎల్వోలు పాత్ర ముఖ్యమైనదని తెలిపారు. ఈ ఆర్ ఓ లు, బిఎల్వోలు కలిసికట్టుగా ఎన్నికల ప్రక్రియకు పనిచేయాలని అన్నారు. ప్రతీ పోలింగ్ బూత్‌లో బీఎల్‌వోలు ఓటర్ల నమోదు పక్రియను నిశితంగా పరిశీలించేలా కషి చేయాలని తెలిపారు. ఈ నెల 9 వ తేదీ లోపు వాటర్ జాబితాకు సంబంధించిన మార్పులు చేర్పుల క్లెయిమ్స్ ను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఈ ఆర్ ఓ లు హరిత, శ్రీనివాసులు, రవిశంకర్ రెడ్డి, నిశాంత్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి పాల్గొన్నారు.

ఆర్ అండ్ బి రోడ్డుకు గండి

దొరవారిసత్రం : తుఫాను ప్రభావంతో దొరవారి సత్రం మండలంలోని తీర ప్రాంత గ్రామాలైన మీ జూరు, కారికాడు, వేలుకాడు గ్రామాలకు వెళ్లే ఆర్ అండ్ బి రహదారికి భారీ గండిపడి ఆ గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. 10 మీటర్ల పైబడి గండి పడటంతో అధికంగా నీరు చేరడంతో అటుగా వెళ్లలేక, ఇటువైపు ఆ గ్రామస్తులు రాలేకఅనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. తుపాను ప్రభావం తగ్గి మూడు రోజుల గడుస్తున్నా ప్రత్యామ్నాయ చర్యలు గానీ, గండి పూడ్చే ప్రయత్నం కానీ ఆర్ అండ్ బి అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టకపోవడం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. పులికాట్ సరస్సు మధ్యలో వెళ్లే ఈ రోడ్డు అధిక నీటి ప్రవాహానికి తెగిపోవడానికి కారణం అక్కడక్కడనీటి ప్రవాహ కల్వర్టులు ఏర్పాటు చేయకపోవడం, రోడ్డుకు బొంతరాయి రెవిట్మెంట్ పనులు చేయకపోవడమే అని పలువురు అభిప్రాయపడుతున్నారు. లోతట్టు ప్రాంతాలైన విఎంఆర్ నగర్ గిరిజన కుటుంబాలకు తహశీల్దార్ పునరావాస కేంద్రంలో వరిహారం అందజేశారు.

గౌరవ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు : గూడూరు
E.P. NO. 13 / 2020, O.S.NO. 29 / 2017
నాగోలు రామిరెడ్డి ...వాది/ Dhr.
Vs
దేవల్ల గురవయ్య ....ప్రతివాది / JDr.

నోటీసు

టు,
దేవల్ల గురవయ్య, S/o వెంకటయ్య,
కుమ్మరకుంట, వెంకటగిరి మండల,
తిరుపతి జిల్లా.

వాది/ Dhr. పై ఎక్జిక్యూషన్ పిటిషన్ మీ మీద దాఖలు చేసియున్నందున మీకు నోటీసుకు గాను తేది. 11-12-2023 న వాయిదా ఉన్నందున మీరు ఉదయం 10.గం॥లకు పైకోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోని యెడల మీ పరోక్షమున పిటిషన్ తీర్మానించబడునని తెలియజేయడమైనది.

ఇట్లు,
పి. భాస్కర్ రావు,
వాది/ Dhr. న్యాయవాది.

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.NO. 310 / 2023, O.S.NO. 32 / 2021
Andhra Pragathi Grameena Bank
Gudur Main Branch,
(Rep.by its Branch Manager) ...పిటిషనరు / వాది
Vs
Derangula Guravaiah & 2 others
....రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
To, Derangula Mounica (R.2)
W/o Late Guravaiah,
R/o Karaballavolu Village, Ozili Mandal,
Tirupathi District.
Derangula Venkataiah (R.3)
R/o Karaballavolu Village, Ozili Mandal,
Tirupathi District.

దావా నోటీసు

పిటిషనరు మిమ్మల్ని దేరంగుల గురవయ్య వారసులుగా చేర్చమని పిటిషను దాఖలు చేసియున్నందున ఇందు విషయమై మీకు ఆక్షేపనలున్న తేది. 26-12-2023 న 10.30 గంటలకు యీ కోర్టులో మీరు స్వతహాగాగాని, సంపూర్ణముగా సంజాయిషి పొందిన అన్ని ప్రశ్నలకు ఉత్తరములు చెప్పగూడిన ప్లీడరు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకోవచ్చును. లేనియెడల పై విషయము మీ పరోక్షములో తీర్మానించబడును.

ఇట్లు,
చిల్లకూరు రఘునాధరెడ్డి,
వాది తరపు న్యాయవాది.

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO. 515 OF 2022
Andhra Pragathi Grameena Bank
Gudur Main Branch,
(Rep.by its Branch Manager) ....వాది
Vs
Puluru Gopi & another ....ప్రతివాదులు
To, Puluru Gopi (D.1)
S/o Garataiah, R/o d.No. 14-184-1, Ranipeta,
Gudur Town & Mandal, Tirupathi District.

దావా నోటీసు

పై నెంబరు దావాలో పరిహారం లోను రికవరీ వాది మీ మీద దావ దాఖలు చేసి వున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తము తేది.10-01-2024 కి వాయిదా వేసి ఉన్నారు. కావున వాయిదా రోజు ఉదయము 10.30 గంటలకు మీరు స్వతహాగాగాని, సంపూర్ణముగా సంజాయిషి పొందిన అన్ని ప్రశ్నలకు ఉత్తరములు చెప్పగూడిన ప్లేడరు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఆక్షేపణలు వున్నయెడల తెలుపుకోవచ్చును. లేనియెడల పై విషయము మీ పరోక్షములో తీర్మానించబడును.

ఇట్లు,
చిల్లకూరు రఘునాధరెడ్డి,
వాది తరపు న్యాయవాది.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, GUDUR.
S.O.P.NO. 165/2023.
Pitla Subramanyam, ...Petitioner
Vs.
1. Pitla Polamma,
2. Ilaka Vajramma,
3. Y.Kalpana,
4. Yaddala Sandeep, ...Respondents

నోటీసు

ఇందు మూలముగా తెలియజేయుట ఏమనగా పై తెలిపిన పిటిషినర్ తనకు మైలంగం సరోజనమ్మ అలియాస్ పిట్ల సరోజనమ్మ గారి విల్లు తేది: 23-08-2017, ద్వార సంక్రమించిన ఆస్తుల వారసత్వం నిరూపణ కొరకు మరియు తన తండ్రి అయిన పిట్ల వెంకట సుబ్బయ్య గారు సదరు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, సూళ్ళూరుపేట లో ఫిక్స్ డిపాజిట్ గా ఉంచిన డిపాజిట్ మొత్తంను రూ. 8,65,369/- తేది:06-04-2023వరకు, తిరిగి తీసుకోనుటకు పై పిటిషన్ వేసియున్నారు. పై పిటిషన్ ఆర్డర్స్‌కు గాను తే 20-12-2023 దిన వాయిదా వేసియున్నారు .కావున ఈ విషయమై ఎవరికైనా ఆక్షేపణలు ఉన్నయెడల తే: 20-12-2023 దిన ఉ.10.30ని. పై కోర్టులో హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలసిందని ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

ఇట్లు
M. Sudarsana Rao., B.A., B.L.,
Advocate, Sullurpet.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE CUM MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL AT SRIKAKULAM
I.A 1413/2023 in M.V.O.P. --/2023

Between:-
Pragada (Konkyana) Chandana.
-Petitioner-Petitioner
And:-
D.C.Kesavulu and others.
-Respondents -Respondents
To,
R-1. D.C.Kesavulu, S/o Chandra Sekhar, aged about 43 years, Hindu, Driver of crime vehicle i.e., Auto No.AP-03 TL-0372, resident of Door No.12-714/1 Bugga Street, Renigunta Town and Mandal, Chittore District.

That the above named Petitioner has filed the above petition IA 1413/2023 in MVOP--/2023 for claiming compensation under M.V. Act, against you and others and the same is posted to **22-12- 2023** for your appearance before the Honourable Court. Therefore you are hereby directed to appear before the Honourable Court on **22-12- 2023 at 10-30 A.M.,** either in person or through an Advocate, failing which the matter will be decided as per Law in your absence.

CHEEDI SANKARA NARAYANA
Advocate, Srikakulam,
Mobile: 9440828212